# ఎపిపిఎస్‌సి గ్రూప్ - 2 పేపర్ - 3

# భారతదేశంలో ప్రణాళికా రచన, భారతదేశ ఆర్థిక వ్యవస్థ

**పేపర్ - 3 పరీక్షలో మంచి మార్కులు సంపాదించాలంటే ఎలా చదవాలి? తెలుసుకుందాం.**

ఇందులో మొత్తం 5 చాప్టర్‌లు ఉన్నాయి.

మొదటి అధ్యాయానికి సంబంధించి పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలు, ప్రణాళికా వ్యయంలో భాగంగా వివిధ రంగాలపై చేసిన వ్యయం, ప్రభుత్వ రంగ పెట్టుబడులు, సమీకరణ, వివిధ ప్రణాళికలలో అవలంబించిన వ్యూహాలు, ప్రణాళికారచనలో ప్రధానమైన వివాదాలు, ప్రణాళికాపరంగా సాధించిన విజయాల గురించి అవగాహన అవసరం. 1991 నుండి పారిశ్రామిక, బ్యాంకింగ్, పన్నులు, ఇన్సూరెన్స్, విదేశీ వాణిజ్యంలో చోటు చేసుకున్న సంస్కరణలు వాటి పర్యవసానంగా విధానపరమైన మార్పుల గురించి క్షుణ్ణంగా చదవాలి.

రెండవ అధ్యాయానికి సంబంధించి ఆర్.బి.ఐ ద్రవ్యవిధానం, ప్రభుత్వం కోశవిధానం, దేశీయంగా, అంతర్జాతీయంగా పారిశ్రామిక వాణిజ్యం, వ్యవసాయ విధాన లక్ష్యాలను సాధించడంలో మనకున్న పరిమితులు, వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి అవగాహన అవసరం.

మూడవ అధ్యాయానికి సంబంధించి భారతదేశంలో సహజ వనరులు, వయో వర్గాల వారీగా జనాభా వృద్ధి దేశంలో వృత్తుల వరంగా జనాభా విభజన, జనాభాకు ఆర్థికాభివృద్ధికి గల సంబంధం, స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీషువారు మనదేశంలో అవలంబించిన స్వేచ్ఛా వాణిజ్య విధానం, వారి పాలనలో యూరోప్, అమెరికా దేశాలకు జరిగిన మేధోవలస ప్రభావం భారతదేశ ఆర్థికాభివృద్ధిని ఏ విధంగా ప్రభావితం చేసింది అనే అంశాలపై అవగాహన అవసరం.

నాలుగవ అధ్యాయానికి సంబంధించి దేశంలో బ్యాంకింగ్ రంగ అభివృద్ధి, వాణిజ్య బ్యాంకుల పరపతి సృష్టి, ఆర్‌బిఐ ద్రవ్య సప్లయ్‌ను కొలవడానికి ఉపయోగించే ఎమ్1 మరియు ఎమ్3 ద్రవ్యోల్బణానికి కారణాలు, పరిష్కారాలు, ప్రభుత్వ విత్తం, వివిధ బడ్జెట్‌లలో పన్నులు, పన్నులు కాని రాబడుల ధోరణుల గురించి పరిశీలించాలి.

ఐదవ అధ్యాయానికి సంబంధించి ఆర్థికవృద్ధి, వృద్ధిని కొలిచే కొలమానాలు, అల్పాభివృద్ధి దేశాల లక్షణాలు, ఈ దేశాల అభివృద్ధి ప్రక్రియలో వివిధ కారకాల వృద్ధి, వివిధ ఆర్థికవేత్తల వృద్ధి వ్యూహాలు, అర్థశాస్త్ర విద్యార్థులకు ఆర్థికపరమైన విశ్లేషణలో ఉపయోగపడే గణాంకాలైన సగటులు, సహసంబంధం, సూచీసంఖ్యల గురించి తెలుసుకోవడం అవసరం.

పై అధ్యయనాలకు సంబంధించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుంటే మంచి మార్కులు స్కోర్ చేయడానికి అవకాశాలు బాగా ఉంటాయి.

**విభాగం 2**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ గ్రామీణ సమాజంలో సమకాలీన సమస్యలు - పరిణామాలు

ఈ విభాగానికి సంబంధించి మంచి మార్కులు



స్కోర్ చేయడానికి ఎలా చదవాలి? తెలుసుకుందాం.

ఇందులో మొత్తం 5 యూనిట్‌లు ఉన్నాయి.

**యూనిట్ - 1**

జాతీయాదాయం, జాతీయాదాయపు మదింపు పద్ధతులు, స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం జాతీయాదాయ అంచనాలు, జాతీయాదాయం నిలకడ ధరలలో, ప్రస్తుత ధరలలో తేడాలు అడిగే అవకాశాలు ఉన్నాయి.

ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన రంగాలు, దేశంలో వ్యవసాయ రంగం వాటా, వ్యవసాయరంగంలో ఉపాధి అవకాశాలు 1950 నుంచి ఇప్పటివరకు. పారిశ్రామిక రంగం వాటా, సేవల రంగం ద్వారా జిడిపిలో సమకూర్చబడుతున్న ఆదాయం, తృతీయ రంగం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు.

స్థూల దేశీయోత్పత్తి అంటే ఏమిటి? ఏయే అంశాలు ఇందులోకి వస్తాయి? తలసరి ఆదాయం అంటే ఏమిటి?

మానవాభివృద్ధి నివేదిక హెచ్‌డిఐను ఎవరు తయారు చేస్తారు? ఎప్పటి నుంచి తయారు చేస్తున్నారు? భారతదేశ స్థానం, ఎపి స్థానం వంటి అంశాలు. జిఎస్‌డిపిలో వ్యవసాయ రంగం వాటా, వ్యవసాయ రంగం మొత్తం జనాభాలో ఎంత శాతం మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది వంటి అంశాలు అడిగే అవకాశాలు ఉన్నాయి.

**యూనిట్ - 2**

ఆంధ్రప్రదేశ్‌లో పంచవర్ష ప్రణాళికలు అంటే భారతదేశంలో కేంద్రం అసలు ప్రణాళికలను ఎందుకు ప్రవేశపెట్టింది. ప్రణాళికలను ఎవరు తయారుచేస్తారు, దీనిని ఎవరు ఆమోదిస్తారు, ఇందులోని సభ్యులు, ఈ సంఘానికి గల అధికారికత ఏమిటి? ఎలా ఏర్పడింది? వంటి అంశాలు చదవాలి.

వివిధ పంచవర్ష ప్రణాళికలకు కేటాయించిన వ్యయం, అందులో ఏపి వాటా ఎంత? ఆంధ్రప్రదేశ్ అత్యధిక కేటాయింపులు ఏ రంగానికి జరిగాయి. ముఖ్యంగా 10, 11 పంచవర్ష ప్రణాళికల గురించి ఎక్కువగా అడిగే అవకాశాలు ఉన్నాయి. 11వ పంచవర్ష ప్రణాళిక వృద్ధిరేటు ఎంత? ప్రణాళిక మొత్తం వ్యయం? ఏ రంగానికి అధిక నిధులను కేటాయించారు? ప్రముఖ రంగాలపై అధికంగా దృష్టి సారించాల్సి ఉంటుంది.

పబ్లిక్, ప్రైవేట్ రంగాల వాటా ప్రణాళిక వ్యయంలో వ్యవసాయ రంగానికి కూడా అధిక ప్రాధాన్యతను కల్పించాలని తీర్మానించింది. ఇందులో భాగంగా వ్యవసాయ రంగానికి 11వ ప్రణాళికలో రూ.2,75,000 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో 11వ ప్రణాళికలో వ్యవసాయ రంగంలో 4.5% వృద్ధిరేటును సాధించాలని నిర్ణయించింది. ఇలా ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి



**యూనిట్ - 3**

**ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణల ఆవశ్యకత, లక్ష్యాలు.**

**సాగునేల :** ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం నికరసాగు భూమి పంటల వారీగా ఎంత, జిల్లాల వారీగా ఏయే పంటలు ఎక్కువగా పండిస్తారు మొదలగు సమాచారాన్ని సేకరించి చదవాలి.

**సాగునీటి పారుదల విస్తీర్ణం :**

ఎ. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం సాగుభూమిలో నీటి పారుదల సౌకర్యాలున్న భూ విస్తీర్ణం

బి. నీటిపారుదల సౌకర్యాలు కాలువలు, బావులు, చెరువుల ద్వారా ఎంత భూమి సాగులోకి వచ్చింది

సి. ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న జలయజ్ఞంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు. ఇప్పటివరకు పూర్తయిన ప్రాజెక్టులు ఎన్ని? వ్యయం, ఎంత భూమికి నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు. ఆయకట్టు ఎంతగా నిర్ణయించారు

పంటల విధానం :

ఎ. ఆంధ్రప్రదేశ్‌లో పండే ముఖ్యమైన ఆహార, వాణిజ్య పంటల గురించిన సమాచారం. ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా ఏయే పంటలు ఉన్నాయి. మొత్తం విస్తీర్ణం ఎంత ఆక్రమించింది వంటి ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

**ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విత్త వనరులు :**

ఎ. వ్యవసాయకా విత్త వనరులలో సంస్థాగతం, సంస్థాగతం కాని వ్యవసాయ విత్త వనరులు. నాబార్డు పాత్ర. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకిచ్చే పావలా వడ్డీ రుణాలు, వాణిజ్య బ్యాంకులు, ప్రయివేటు వ్యాపారుల పాత్ర, రైతులకు ప్రభుత్వం ఇచే తక్కువ రుణాలు, స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలు, రుణభారం, రైతుల ఆత్మహత్యలు వంటి ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

వ్యవసాయ సబ్సిడీలు :

ఎ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయరంగానికి కల్పిస్తున్న సబ్సిడీలు, సబ్సిడీలపై విత్తనాల పంపిణీ, వ్యవసాయ పరికరాల పంపిణీ, ఎరువుల పంపిణీ, సాంకేతిక పరికరాలపై ఇచ్చే సబ్సిడీలు.



ఉదా : ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి ఆధునిక సాంకేతిక పరికరాలపై ఇచ్చే సబ్సిడీలను గురించి ప్రశ్నలు అడిగే అవకాశాలు ఉన్నాయి.

**యూనిట్ - 4**

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు :

1. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ముఖ్యమైన పరిశ్రమల గురించి తెలుసుకోవాలి
2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రకటించిన వివిధ పారిశ్రామిక చట్టాలు, రాయితీలు, రక్షణలు, పరిశ్రమల వర్గీకరణ, పెట్టుబడి పరంగా వర్గీకరణ ఎలా చేస్తారు వంటి ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.
3. రాష్ట్రంలోని పరిశ్రమలు జిఎస్‌డిపిలో ఎంత శాతం వాటాను కలిగి ఉన్నాయి, అవి ఎంత శాతం జనాభాకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి, జిల్లా పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు ఎప్పుడు జరిగింది, జిల్లాల వారీగా అత్యధిక, అత్యల్ప పరిశ్రమలు ఎక్కడెక్కడ ఉన్నాయి.
4. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి అడగవచ్చు.

ఉదా : విద్యుచ్ఛక్తి కొరత, ముడిసరుకు, సంస్థాగతంగా ఉండే సమస్యలు, సంస్థాగతం కాని సమస్యలు (సంస్థాగతం అంటే ప్రభుత ్వపరం కావచ్చు, యాజమాన్యపరం కావచ్చు, కార్మికుల పరంగా కావచ్చు. సంస్థాగతం కాని అంటే ప్రైవేటు వ్యక్తుల నుంచి ఎదురయ్యే సమస్యలు, న్యాయపరమైనవి వంటి సమస్యలు)

ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాలు :

1. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక, కేంద్రీయ, జిల్లా, రాష్ట్ర సహకార సంఘాలు, వాటి విధులు, వీటికి వచ్చే నిధులు ఎవరు సమకూరుస్తారు, సహకార సంఘాలు ఎప్పుడు ఏర్పాటు చేశారు, ఈ సంఘాలకు ఇచ్చే పరపతి మొత్తం, పరపతిలో వీరి వాటా ఎంత? సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు, సహకార సంఘాల చట్టాలు-1964, ఎమ్ఏసి చట్టం -1995ల గురించి కూడా తెలుసుకోవడం మంచిది.

**యూనిట్ - 5**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తుల స్వరూపం :

1. వ్యవసాయరంగంలోని ప్రధాన ఉత్పత్తులు (వరి, మొక్కజొన్న, సజ్జ, రాగులు ప్రధాన ఆహారపంటలు). పప్పుదినుసులు, కంది, పెసర, మినుములు, సెనగలు వంటివి, నూనెగింజలు, వాణిజ్యపంటలు (ప్రత్తి, చెరకు, పసుపు) ఇలా వర్గీకరించుకొని ఈ పంటలలోని రకాలు, వంగడాల పేర్లు, పండే జిల్లాలు, వాటి సాగు విస్తీర్ణం, మద్దతు ధర, సిఫార్సులు చేసిన కమిటీలు, అవి చేసిన సిఫార్సుల గురించి అడిగే అవకాశాలు ఉన్నాయి.
2. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ, పిడిఎస్ ద్వారా ఏయే ఉత్పత్తులు సరఫరా చేస్తున్నారు. (బియ్యం, చక్కెర, గోధుమ, కిరోసిన్ లాంటి నిత్యావసర వస్తువులు). ఇవి ఎలా ఇస్తారు. కుటుంబ పరిమాణం ఎంత. మొత్తం తెల్లకార్డుదారులు ఎంతమంది ఉన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం 2008 ఏప్రిల్ నుంచి మళ్లీ రూ.2/-కే కిలో బియ్యం ఇస్తోంది కాబట్టి దీనివల్ల ఎంత మందికి మళ్లీ ప్రయోజనం కలుగుతోంది. ప్రభుత్వంపై పడేభారం ఎంత. అంత్యోదయ అన్నయోజన, అన్నపూర్ణ లాంటి పథకాల వివరాలు ఇవి వెరికి, ఎన్నికిలోల బియ్యంను పంపిణీ చేస్తున్నారు మొదలగు వివరాలను అడిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.
3. ఆంధ్రప్రదేశ్‌లో సేవారంగం ప్రాముఖ్యత. జిఎస్‌డిపిలో సేవల రంగం వాటా ఎంత? సేవల రంగం ద్వారా సాధించిన ఉద్యోగిత, సేవల రంగానికి ఎందుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు.
4. సేవల రంగంలో రవాణా, కమ్యూనికేషన్‌ల ప్రాధాన్యత. ఈ రెండూ రంగాల ద్వారా వస్తున్న ఆదాయం జిఎస్‌డిపిలో ఎంత? ఈ రెండు రంగాలు కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు. ప్రభుత్వం ఈ రెండు రంగాలకు ప్రణాళికలలో, వార్షిక ప్రణాళికలలో కేటాయిస్తున్న మొత్తం.
5. పర్యాటక రంగంలో ప్రవేశపెట్టిన స్కీమ్‌లు, ఎకో టూరిజం, పర్యాటక రంగం వల్ల కలిగే లాభాలు (పర్యాటక రంగం ద్వారా రాష్ట్రానికి ఎంత మొత్తం ఆదాయం సమకూరుతుంది. ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్, డిపార్ట్‌మెంట్ గురించి) తెలుసుకోవడం చాలా అవసరం.
6. దేశంలో, రాష్ట్రంలో శరవేగంగా పెరుగుతున్న ఐటి, బయోటెక్నాలజీ రంగాల గురించి, వృద్ధిరేటు, ప్రధాన పరిశ్రమలు, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవడం అత్యంత అవసరం.